ఎమ్మెల్యే కోవ లక్ష్మికి శుభాకాంక్షలు

ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మికి పుష్పగుచ్ఛం అందిస్తున్న నాయకులు

రెబ్బెన, జనవరి 3 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలో ఎమ్మెల్యే కోవ లక్ష్మిని శుక్రవారం రెబ్బెన మండలంలోని బీఆర్ఎస్ నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి, పుష్పగుచ్ఛం అందించారు. నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. శాలువ కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ అజ్మీరా బాబురావు, మాజీ ఎంపీటీసీ కడతల మల్లయ్య, మాజీ ఉప సర్పంచ్ బొమ్మినేని అహల్యాదేవి, మాజీ ఉప సర్పంచ్ బొమ్మినేని శ్రీధర్, బీఆర్ఎస్ మహిళా విభాగం మండలాధ్యక్షురాలు అన్నపూర్ణ అరుణ, బీఆర్ఎస్ నాయకులు అన్నపూర్ణ మురళీగౌడ్, రామడుగుల శంకర్, అక్కేవార్ దయాకర్, చాపిడి గణేశ్, వేయిగండ్ల కృష్ణ, చిలుముల శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్పీ ఆఫీస్‌లో న్యూ ఇయర్ వేడుకలు

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 3 : నూతన సంవత్సర వేడుకలను కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా పోలీసు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. శుక్రవారం ఉదయం నుంచి పోలీసులు, వివిధ రంగాలకు చెందిన అధికారులు, ప్రజలు, మీడియా ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. తాము అనుకున్న లక్ష్యాలు సాధించాలని, రానున్న రోజుల్లో మరింత ఉత్సాహంగా విధుల్లో రాణిస్తూ శాంతి భద్రతలను నియంత్రించడంలో కృషి చేయాలన్నారు. అదనపు ఎస్పీ ప్రభాకర్ రావు, ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజన్, ఆర్ఐలు, ఇన్‌స్పెక్టర్లు, ఎస్ఐలతో పాటు, ఇతర విభాగాల పోలీస్ అధికారులు, జిల్లా పోలీస్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

వంద శాతం ఉత్తీర్ణత సాధించాలి

చెన్నూర్, జనవరి 3 : పదోతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించడంతో పాటు, ప్రతి ఒక్క విద్యార్థి 10/10 జీపీఏ తీసుకరావాలని డీటీడీవో జాదవ్ అంబాజీ అన్నారు. చెన్నూర్ పట్టణంలోని గిరిజన ఆశ్రమోన్నత పాఠశాలను శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పదోతరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మిషన్ లక్ష్యంలో భాగంగా పదోతరగతి విద్యార్థులకు వంద రోజుల ప్రణాళికను తయారు చేసి, పాఠశాలకు ఇచ్చినట్లు, రోజు వారీగా, సబ్జెక్టుల వారీగా స్లిప్‌టెస్టులు నిర్వహించాలని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలసి మధ్యాహ్నం భోజనం చేశారు. ఏసీఎంవో రాజమౌళి, హెచ్ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి

ఆసిఫాబాద్ అంబేద్కర్ చౌక్, జనవరి 3 : వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున ఉత్తమ ఫలితాల సాధన దిశగా విద్యార్థులను సన్నద్ధం చేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ అదనపు కలెక్టర్ దీపక్ తివారీ అన్నారు. జిల్లా కేంద్రంలోని జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో శుక్రవారం ఆకస్మికంగా సందర్శించి, వంటశాల, గదులు, నిత్యావసరాల నాణ్యత, పరిసరాలతో పాటు, రిజిస్టర్లను పరిశీలించారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి, వారి పఠనా సామర్థ్యాన్ని పరీక్షించారు. గడువులోగా సిలబస్ పూర్తి చేయాలని, వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. వంట సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాలో ధాన్యం డబ్బు జమ

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 3 : మంచిర్యాల జిల్లాలో 317 కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించిన ధాన్యానికి సంబంధించి రూ.111.24 కోట్లను సంబంధిత రైతుల ఖాతాల్లో జమచేసినట్లు అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటి వరకు 81,489 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించగా, ఇందులో 28,115 మెట్రిక్ టన్నుల సన్నరకం ధాన్యం ఉందని పేర్కొన్నారు.

ఆశ్రమ పాఠశాల తనిఖీ

వేమనపల్లి, జనవరి 3 : వేమనపల్లిలోని ఆశ్రమ పాఠశాలను శుక్రవారం జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి జాదవ్ అంబాజీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల పరిసరాలను పరిశీలించారు. పదో తరగతి విద్యార్థులు వంద శాతం ఫలితాలు సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. నూతన మెనూ తప్పనిసరిగా పాటించాలని సూచించారు. అసంపూర్తిగా ఉన్న ప్రహరీని పరిశీలించి త్వరగా పూర్తి చేసేలా అధికారులతో మాట్లాడుతానని తెలిపారు. ఆయన వెంట ఏసీఎంవో రాజమౌళి ఉన్నారు.

పెద్దపులి దాడిలో బర్రెకు స్వల్ప గాయాలు

పెంచికలపెట్, జనవరి 3 : కొండపల్లి అటవీప్రాంతంలో శుక్రవారం పెద్దపులి దాడి చేయడంతో బర్రెకు స్వల్పగాయాలైనట్లు గ్రామస్తులు తెలిపారు. కొండపల్లి గ్రామానికి చెందిన రైతు బుర్రి నారాగౌడ్ గేదె ఎప్పటిలాగే గ్రామ సమీప అటవీ ప్రాంతంలోకి మేతకు వెళ్లింది. తిరిగి వస్తున్న క్రమంలో పాత రెబ్బెన దారిలో పెద్దపులి ఒక్కసారిగా గేదెపై దాడి చేసింది. గమనించిన పశువుల కాపరులు కేకలు వేయడంతో అది అటవీ ప్రాంతంలోకి వెళ్లింది. ఈ విషయమై ఎఫ్ఆర్వో అనిల్ కుమార్‌ను వివరణ కోరగా.. దాడి జరిగిన మాట వాస్తవమేనని.. కానీ ఘటన ప్రాంతంలో పెద్దపులి పాదముద్రలు కనిపించలేదన్నారు. పెద్దపులినా.. లేక వేరే ఇతర జంతువేదైన దాడి చేసిందా అనే కోణంలో ట్రాకింగ్ చేస్తున్నట్లు ఆయన వివరించారు.

ఉచిత శిక్షణ తగతులకు దరఖాస్తుల ఆహ్వానం

మందమర్రి, జనవరి 3 : మహిళలకు స్వయం ఉపాధి కల్పించేందుకు మందమర్రి ఏరియా సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ తరగతులకు ఆసక్తి గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. టైలరింగ్, బ్యూటీషియన్, మగ్గం వర్క్, కంప్యూటర్ కోర్సు(డీసీఏ)లో మూడు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. సింగరేణి ఉద్యోగులు, మాజీ ఉద్యోగుల కుటుంబ సభ్యులు, భూ నిర్వాసిత మహిళలు, కేకే ఓసీ, ఆర్కే ఓసీ పరిసర గ్రామాల మహిళలు దరఖాస్తు చేసుకునేందుకు అర్హులని తెలిపారు. ఆసక్తి గల వారు 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

PUBLIC NOTICE

This is to inform the General Public, Banks and all financial institutions that One Sri MOHAMMED SOHEEB, S/o MOHAMMED DASTHAGIR, R/o Zafar Nagar, Mancherial Who approached my client Bank i.e. Indusind Bank, Mancherial Branch for availing LOAN facility by producing Registered Sale Deed Bearing Document No. 12556/2018, Dt : 01-11-2018 Registered Before SRO, Mancherial executed by Smt RAYINI SHASHIKALA, W/o RAMESH in favour of Sri MOHAMMED SOHEEB, S/o MOHAMMED DASTHAGIR, the below mentioned Schedule Property with Boundaries.

SCHEDULE OF PROPERTY

House Bearing No. 29-1/119/A/1 Constructed in House Plot admeasuring Land to an extent of 204 Square Yards = 170.56 Square Meters Situated at Garmilla Village, Within the Limits of Mancherial Municipality, Mandal : Mancherial, Dist : Mancherial with the following boundaries:-

East : House of Pathi Ramakrishna
West : Purchasing Land of Mohammed Khaja Moyinuddin
North: Road
South : House of Rayini Shashikala (Vendor)

Hence, the General Public, Banks and all financial institutions hereby informed that, whoever, having any objections, claims, rights or any sort of right/objections over the said Document and property , they may write, or submit along with documentary proof in support of the same to the undersigned within (7) days to the under signed with documentary proof. After (7) days my client will deal with the property and create charge with Bank by mortgaging the above property.

Sd/- **P. Sanjay Kumar Jain, P. Vijay Kumar Jain,** Advocates
Mancherial. Cell: 98494 77424.

మైనారిటీ అభ్యర్థులకు ఉచిత శిక్షణ

మంచిర్యాల (ఏసీసీ), జనవరి 3 : పోటీ పరీక్షలకు హాజరయ్యే నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ అందించనున్నట్లు జిల్లా మైనార్టీ సంక్షేమ శాఖాధికారి నీరటి రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రూప్ 1,2, 3, 4 కేంద్ర ప్రభుత్వ స్టాఫ్ సెలక్షన్ కమిషన్, ఆర్ఆర్బీ, బ్యాంకింగ్ తదితర పోటీ పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు అనుభవజ్ఞులైన అధ్యాపకులతో 4 నెలలు శిక్షణనిస్తామని పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు 10వ తేదీలోగా కలెక్టరేట్‌లోని తమ కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. వివరాలకు 90631 55001 నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషిచేయాలి

- కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే

ఆసిఫాబాద్ అంబేద్కర్‌చౌక్, జనవరి 3 : పదోతరగతి వార్షిక పరీక్షలోల విద్యార్థుల ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషిచేయాలని కుమ్రం భీం ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే సూచించారు. కలెక్టరేట్‌లో శుక్రవారం అదనపు కలెక్టర్ దీపక్ తివారీతో కలిసి మండల విద్యాధికారులు, ప్రధానోపాధ్యాయులతో వంద శాతం సాధన కార్యక్రమంపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఫలితాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో నిలుపడంతో పాటు, 10 జీపీఏ సాధించేలా కృషి చేయాలన్నారు. జిల్లా విద్యాశాఖ పరీక్షల కార్యదర్శి వెంకటేశ్వర స్వామి, పరీక్షల సహాయ కమిషనర్ ఉదయ్ బాబు, జిల్లా విద్యాశాఖ క్వాలిటీ కో-ఆర్డినేటర్ శ్రీనివాస్, కో-ఆర్డినేటర్ అబిద్ అలీ, మండల విద్యాధికారులు, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎంలు పాల్గొన్నారు.

నిర్భయంగా పరీక్షలకు హాజరవ్వాలి..

పదోతరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలపై భయం లేకుండా నిర్భయంగా హాజరవ్వాలని కలెక్టర్ సూచించారు. కలెక్టరేట్‌లో గిరిజన సంక్షేమ శాఖ అధికారి రమాదేవితో కలిసి గిరిజన, సాంఘిక, మైనార్టీ సంక్షేమ, వెనుకబడిన తరగతుల గురుకులాలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధమవుతున్న తీరు, విద్యార్థులు భవిష్యత్‌లో ఎంచుకొనే సబ్జెక్టుల గురించి తెలుసుకున్నారు. పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

హైమన్ డార్ఫ్ దంపతుల వర్ధంతి విజయవంతం చేయాలి..

జైనూర్ మండలం మార్లవాయిలో 11వ తేదీన జరుగనున్న హైమన్ డార్ఫ్ బెట్టి ఎలిజబెత్ దంపతుల 38వ వర్ధంతిని విజయవంతం చేయాలని కలెక్టర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లో కమిటీ ప్రతినిధులతో కలిసి వర్ధంతి సంబంధిత ఆహ్వాన పత్రికలు, గోడ ప్రతులను ఆవిష్కరించారు. అధికారులు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు సమన్వయంతో పనిచేసి, వేడుకలను విజయవంతం చేయాలని తెలిపారు. డీసీసీ అధ్యక్షుడు కే విశ్వప్రసాద్ రావు, ఆసిఫాబాద్ మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, మాజీ ప్రజాప్రతినిధులు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఈవీఎంల భద్రత కోసం పటిష్ట చర్యలు

మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్

ఈవీఎంలను పరిశీలిస్తున్న మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్

హాజీపూర్, జనవరి 3 : ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత కోసం పటిష్టమైన చర్యలు తీసుకున్నట్లు మంచిర్యాల జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. హాజీపూర్ మండలం ముల్కల్లలోని ఐజా ఇంజినీరింగ్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం నుంచి శుక్రవారం నస్పూర్‌లోని ఈవీఎం గోదాముకు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల తరలింపు ప్రక్రియను అదనపు కలెక్టర్ సభావత్ మోతీలాల్, మంచిర్యాల ఆర్డీవో శ్రీనివాస రావు, హరికృష్ణ, చెన్నూర్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ చంద్రకళతో కలిసి గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో పరిశీలించారు. జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి అసెంబ్లీ నియోజకవర్గాలకు సంబంధించిన కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూం నుంచి ఎలక్ట్రానిక్ ఎటింగ్ యంత్రాలను కట్టుదిట్టమైన భద్రతా నడుమ నస్పూర్‌లోని ఈవీఎం గోదాముకు తరలించామన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం అధికారులు, వివిధ పార్టీల రాజకీయ ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

చట్టాలపై విద్యార్థులకు అవగాహన

కాగజ్‌నగర్, జనవరి 3 : కాగజ్‌నగర్ పట్టణంలోని పెట్రోల్ పంపు జడ్పీ సెకండరీ పాఠశాలలో శుక్రవారం డివిజన్ షీటీం ఆధ్వర్యంలో మహిళలు, విద్యార్థులకు చట్టాలపై అవగాహన కల్పించారు. షీటీం ప్రతినిధి రమాదేవి మాట్లాడుతూ.. మహిళలు హింస, ఈవ్‌టీజింగ్, సైబర్ క్రైమ్‌కు గురైతే వెంటనే షీ టీంను సంప్రదించాలని సూచించారు. మహిళలకు రక్షణ కల్పించేందుకే షీ టీంలు పనిచేస్తున్నాయని, అత్యవసర సమయంలో డయల్ 100కు కాల్ చేయాలని, కాగజ్‌నగర్ షీటీం సెల్ నంబర్ 8712670 565కు సంప్రదించాలని సూచించారు. షీటీం సభ్యులు సునీత, శ్రీనివాస్ ఉన్నారు.

రెబ్బెన, జనవరి 3 : రెబ్బెన మండలం గంగాపూర్ కేజీబీవీలో అదనపు ఎస్పీ ప్రభాకర్‌రావు పర్యవేక్షణలో విద్యార్థులు, సిబ్బందికి షీటీం ఇన్‌చారిజ డబ్ల్యూహెచ్‌సీ సునీత అవగాహన కల్పించారు. ఎవరైనా వేధింపులకు పాల్పడితే 87126 70564 నంబర్‌కు సమచారం అందించాలని సూచించారు. టీషీం సిబ్బంది స్వప్న, శ్రీలత పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రీ బాయి పూలే వర్ధంతి

రెబ్బెన : గోలేటి సీహెచ్‌పీలో మాట్లాడుతున్న గోలెం గట్టయ్య

మంచిర్యాల అర్బన్ : విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న మమత సభ్యులు

నమస్తే నెట్‌వర్క్, జనవరి 3 : దేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘ సంస్కర్త సావిత్రీ బాయి పూలే జయంతి వేడుకలను మంచిర్యాల, కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాల్లో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటాలు, విగ్రహాలకు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పలువురు మాట్లాడుతూ.. సామాజిక విప్లవకారిణిగా సావిత్రీ బాయి పూలే చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోగా, టీచర్లను సన్మానించారు.

బోనస్ కోసం ధాన్యం పక్కదారి

ధాన్యం బస్తాలతో ఉన్న లారీ

దండేపల్లి, జనవరి 3 : దండేపల్లి మండలం కొత్తమామిడిపెల్లి గ్రామంలో శుక్రవారం రైతుల వద్ద కొనుగోలు చేసిన ధాన్యాన్ని ప్రభుత్వం రైతులకు ప్రకటించే రూ.500 బోనస్ కోసం పక్కదారిని పట్టించారు. ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ అంజయ్య, లింగయ్య తెలిపిన వివరాల ప్రకారం.. కొత్త మామిడిపెల్లికి చెందిన ఎంబడి సురేందర్, దనిశెట్టి నరేశ్ 295 ధాన్యం బస్తాలను కొనుగోలు చేసి లారీలో జమ్మికుంటలోని ఓ ప్రైవేటు మిల్లుకు తరలిస్తున్నారు. పక్కా సమాచారం మేరకు గూడెం వద్ద ఆర్ఐ భూమన్న లారీని ఆపి తనిఖీ చేశారు. ఫారం 10 సంతకం ఉండడంతో ధాన్యం లోడ్‌తో ఉన్న లారీని దండేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అందుకు సంబంధించి గ్రామంలో విచారించగా, తమ అవసరాల నిమిత్తం అమ్ముకోవడం జరిగిందని రైతులు తెలిపారు. కాగా ఐకేపీ ద్వారా అందించే రూ.500 బోనస్ కోసం 570 ఖాళీ సంచులను లారీలో తరలిస్తున్నారని అధికారులు పేర్కొన్నారు. ఫోర్జరీ సంతకం చేసి, బోనస్ నొక్కేందుకు ప్రయత్నించిన సురేందర్, నరేశ్‌తో పాటు, గన్ని సంచులు అందించిన ఐకేపీ సీఏ శ్రీలతపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

గురుకులంలో ప్రవేశాలకు దరఖాస్తులు

మాట్లాడుతున్న ప్రిన్సిపాల్ కారం భద్రయ్య

ఆసిఫాబాద్ టౌన్, జనవరి 3 : గురుకులంలో ఐదోతరగతిలో ప్రవేశాలకు దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు స్థానిక పీటీజీ గురుకుల ప్రిన్సిపాల్ కారం భద్రయ్య తెలిపారు. ఈ సందర్భంగా గురుకులంలో శుక్రవారం ఆయన మాట్లాడారు. విద్యార్థులు గురుకుల విద్యను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరం 4వ తరగతి చదువుతున్న విద్యార్థులు ఈ అవకాశానని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రూ.100 రుసుం చెల్లించి, మీ సేవ, ఇంటర్‌నెట్ కేంద్రాల్లో ఫిబ్రవరి 1వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రవేశ పరీక్ష ఫిబ్రవరి 23న ఉంటుందని, వివరాలకు సమీప గురుకుల పాఠశాలలో గానీ, http:tgcet.cgg.gov.in వెబ్‌సైట్‌లో గానీ సంప్రదించాలని తెలిపారు.

విద్యార్థుల కోసం కలెక్టర్‌కు దుప్పట్ల అందజేత

హాజీపూర్, జనవరి 3 : మంచిర్యాల కలెక్టర్ దీపక్ కుమార్‌ను శుక్రవారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వర్లు, మండల పంచాయతీ అధికారుల అసోషియోషన్ అధ్యక్షుడు శ్రీపతి బాపురావ్, ఎంపీవోలు మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమొక్కల అందించి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం చలి తీవ్రంగా ఉండడంతో వివిధ హాస్టళ్లలోని విద్యార్థులకు దుప్పట్లను అందజేయాలనే ఉద్దేశంతో కలెక్టర్‌కు అందజేశారు. అసోసియేషన్ కార్యదర్శి అజ్మత్ అలీ, కోశాధికారి ఎస్‌కే సర్దర్ అలీ, మండల పంచాయతీ అధికారులు అనిల్ కుమార్, సత్యనారాయణ, వేదాల శ్రీనివాస్, నామని శ్రీనివాస్, బుగ్గారం శ్రీనివాస ప్రసాద్, అక్తర్ మోయినుద్దీన్, శ్రీనివాస్ రెడ్డి, ఉమర్ షరీఫ్, జలందర్, జిల్లా పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన ఉండాలి

హాజీపూర్, జనవరి 3 : ప్రతి ఒక్కరూ రోడ్డు ప్రమాదాలపై అవగాహన కలిగి ఉండాలని మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కిశోర్ రెడ్డి సూచించారు. రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం మండలంలోని ముల్కల్ల జడ్పీ సెకండరీ హైస్కూల్‌లోని విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎంవీఐ మాట్లాడుతూ.. తమ తల్లితండ్రుల వద్ద ఉన్న వాహనాలకు ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కాగితాలు, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు, పొల్యూషన్ కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంవీఐలు రంజిత్ రెడ్డి, సూర్యతేజ, ప్రధానోపాధ్యాయుడు బొమ్మ గణపతి రెడ్డి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మందమర్రి జీఎంకు శుభాకాంక్షలు

మందమర్రి, జనవరి 3 : మందమర్రి ఏరియా జీఎం దేవేందర్‌కు టీబీజీకేఎస్ నాయకులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. జనరల్ మేనేజర్ కార్యాలయంలో శుక్రవారం జీఎం దేవేందర్‌ను మర్యాదపూర్వకంగా కలసి, స్వీట్లు పంచారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

జైనూర్, జనవరి 3 : మండలంలోని జంగావ్ శివారులో శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలోఆసిఫాబాద్‌కు చెందిన ఎం శ్రీనివాస్ (36) మృతిచెందగా, మరో ముగ్గురికి తీవ్రగాయాలనట్లు ఎస్ఐ డీ సాగర్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం.. మాహారాష్ట్రలోని పండర్‌పూర్ దైవదర్శనానికి కారులో వెళ్లి వస్తున్న క్రమంలో శుక్రవారం వేకువజామున జంగావ్ గ్రామ సమీపంలో కారు అదుపుతప్పి కల్వర్టును ఢీకొట్టింది. దీంతో మల్లూరి శ్రీనివాస్ అక్కడికక్కడే మృతిచెందగా, గాయపడిన మరో ముగ్గురిని ఆదిలాబాద్ రిమ్స్ దవాఖానకు తరలించారు. శ్రీనివాస్ అన్నయ్య శివరాం కృష్ణ ఫిర్యాదు మేరకు డ్రైవర్ మసాదే చింటూపై కేసు నమోదుచేసినట్లు ఎస్ఐ తెలిపారు.

మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధిలో ఒకరు..

మందమర్రి, జనవరి 3 : మందమర్రి పోలీస్‌స్టేషన్ పరిధి పులిమడుగు గ్రామ సమీపంలో శుక్రవారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఐత రాజు(24) అక్కడికక్కడే మృతి చెందగా, మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. పట్టణ ఎస్ఐ రాజశేఖర్ తెలిపిన వివరాల ప్రకారం.. ర్యాలీ ఘట్పూర్‌కు చెందిన రాజు, కళ్యాణ్, ప్రభాస్ బైక్‌పై భీమిని మండలం భీంపూర్ గ్రామానికి చెందిన బంధువుల ఇంటికి వెళ్లి, తిరిగి వస్తున్నారు. పులిమడుగు ఫ్లై ఓవర్ సమీపంలోని ఆదిత్య స్టీల్స్ అండ్ బ్రిక్స్ ఫ్యాక్టరీ సమీపంలో నాలుగు వరుసల జాతీయ రహదారిపై ప్రమాదానికి గురయ్యారు. రాజు మృతి చెందగా, గాయపడిన ఇద్దరిని మంచిర్యాల ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదని ఎస్ఐ తెలిపారు.

రైతు సమస్యలు పరిష్కరించాలి

సిర్పూర్(యూ), జనవరి 3 : రైతుల భూ సమస్యలను పరిష్కరించేలా కృషి చేయాలని బీఆర్ఎస్ పార్టీ సిర్పూర్(యూ) మండలాధ్యక్షుడు తొడసం ధర్మరావ్ తహసీల్దార్ ఉదయ్‌కుమార్‌ను కోరారు. ఈ మేరకు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి, నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. మండలంలోని రైతులకు సరైన అవగాహన లేక తమ భుములను విరాసత్ చేసుకోలేకపోతున్నారన్నారు. అలాంటి వారికి సహకరించాలని కోరారు. మడావి బొజ్జిరావ్, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

హైమన్ డార్ఫ్ వర్ధంతికి తరలిరావాలి

జైనూర్, జనవరి 3 : జైనూర్ మండలం మార్లవాయి గ్రామంలో 11న జరిగే ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ 38వ వర్ధంతి వేడుకలకు ప్రజలు పెద్ద ఎత్తున తరలి రావాలని హైమన్ డార్ఫ్ యూత్ సభ్యులు కోరారు. ఈ మేరకు సంబంధిత కరపత్రాలను శుక్రవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆదివాసీ మిత్ర వెల్ఫేర్ సోసైటీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు డైరెక్టర్ ఆడ వెంకటేశ్ తెలిపారు. సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు మడావి భీంరావ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మెస్రం అంబాజీరావ్, ప్రొఫెసర్ హైమన్ డార్ఫ్ యూత్ మార్లవాయి సభ్యులు, సార్‌మేడి, గణపత్, మార్లవాయి మాజీ సర్పంచ్ కనక ప్రతిభావెంకటేశ్, నాయకులు కుమ్ర శంకర్, కొడప ప్రకాశ్, గణపత్‌రావ్, కనకరాజు గుస్సాడీ టీం లీడర్ కనక సుదరన్శన్ పాల్గొన్నారు.

మెనూ ప్రకారం భోజనం అందించాలి

చింతలమానేపల్లి, జనవరి 3 : కేజీబీవీని ఎంపీడీవో కోట ప్రసాద్, ఎంఈవో జయరాజ్ సందర్శించారు. తరగతి గదులు, వంట గది, కూరగాయల స్టోర్ రూంను పరిశీలించారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని తెలిపారు. కాంట్రాక్టర్ కూరగాయలను వారానికి రెండు సార్లు సరఫరా చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం విద్యార్థినులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు.

బాక్సింగ్‌లో విద్యార్థుల ప్రతిభ

కాగజ్‌నగర్, జనవరి 3 : హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో జరిగిన సీఎం కప్ రాష్ట్రస్థాయి బాక్సింగ్ పోటీల్లో కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లాకు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపారని జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు వేముర్ల మధు తెలిపారు. జిల్లా బాక్సింగ్ అసోషియేషన్, ముత్తు మెమోరియల్ బాక్సింగ్ క్లబ్‌లో శిక్షణ పొందిన పలువురు బాక్సర్లు పోటీలో పాల్గొనగా, సబ్ జూనియర్ విభాగంలో జే శ్రీశిత(బంగారు), జూనియర్ విభాగంలో జే శ్రీకర్ కుమార్ (సిల్వర్), జే హర్షిత (బ్రాంజ్) పతకాలు సాధించినట్లు పేర్కొన్నారు. ఈ ముగ్గురూ ఒకే కుటుంబానికి చెందిన అక్కాచెల్లెళ్లు, సోదరుడు కావడం విశేషం. వీరితో పాటు, శిక్షణ ఇచ్చిన ముత్తు బాక్సింగ్ క్లబ్ ప్రధాన కార్యదర్శి, మాస్టర్ శేఖర్‌ను జిల్లా బాక్సింగ్ క్లబ్ అసోషియేషన్ చైర్మన్ శివకుమార్ నాయర్, ముత్తు బాక్సింగ్ క్లబ్ ట్రెజరర్ రమాకాంత్ యాదవ్, వైస్ ప్రెసిడెంట్ కంబాల జయందర్, సీనియర్ బాక్సర్లు వినయ్, సాయి, వంశి, శివ, లక్ష్మి, సభ్యులు పీఈటి రాకేశ్ తదితరులు విద్యార్థులకు అభినందించారు.

జీవోను విడుదల చేయాలి

సీసీసీ నస్పూర్, జనవరి 3 : సివిల్ సప్లయ్ హమాలీ రేట్ల పెంపు జీ